క్లుప్తంగా

తహసీల్దార్‌కు వినతి



తహసీల్దార్ అరుణకు వినతిపత్రం అందిస్తున్న రైతులు

వైరా: మండలంలోని దాచాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని రైతులు శుక్రవారం తహసీల్దార్ నారపోగు అరుణకు వినతిపత్రం అందించారు. దాచాపురం, గరికపాడు, లింగన్నపాలెం పరిధిలోని గరికపాడు పీఏసీఎస్ సెంటర్ నందు ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినట్లు బ్యానర్ ఏర్పాటు చేసి ఇంత వరకు రైతులను పట్టించుకోవడం లేదన్నారు. తక్షణమే కొనుగోళ్లు మొదలు పెట్టి రైతులను ఆదుకోవాలని కోరారు. రైతులు శీలం నాగిరెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, చెన్నారెడ్డి, వెంకటనర్సిరెడ్డి తదితరులున్నారు.

మహిళా ఉద్యమ నేత దుర్గాదేవి

వైరా: అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య (ఐద్వా) ఆధ్వర్యంలో మండలంలోని గండగలపాడులో మహిళా ఉద్యమ నిర్మాత కొండపల్లి పద్మావతి ప్రథమ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా వైరాపట్టణ అధ్యక్షురాలు మచ్చా మణి పద్మావతి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె సేవలను కొనియాడారు. కార్యక్రమంలో విజయ, అనూష, వెంకటసాయి లక్ష్మి, శ్రీలత, రమ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను నమ్మొద్దు..

ఎర్రుపాలెం: మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీని నమ్మొద్దంటూ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి కోరారు. శుక్రవారం రాత్రి హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా బంజరలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేసే అభివృద్ధి పథకాలపై వివరించారు. కార్యక్రమంలో నాయకులు నరసింహారావు, భార్గవ్, ఉదయ భాస్కర్, నందు, కృష్ణ, శ్రీనివాసరావు, లక్ష్మణ్ రావు, జానీభాషా, వెంకటనరసయ్య, శ్రీను, బాబురావు, రాజేష్, అనీల్ కుమార్, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపన

వైరారూరల్: మండలంలోని విప్పలమడక గ్రామంలో నాబార్డ్ నిధులు రూ. 24.36 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సొసైటీ గోదాముకి శుక్రవారం సర్పంచ్ తుమ్మల జాన్ పాపయ్య శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో గరికపాడు సొసైటీ చైర్మన్ అయిలూరి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ వీరభద్రం పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ఎర్రుపాలెం: మండలంలోని పలు గ్రామాలకు చెందిన ఏడుగురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. శుక్రవారం మండలంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండలాధ్యక్షుడు పంబి సాంబశివరావు, ఎంపీపీ దేవరకొండ శిరీష రూ. 2.61లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ అప్పారావు, ఎంపీటీసీ మస్తాన్‌వలీ, కృష్ణారావు, కిషోర్, నాయకులు శ్రీనివాసరెడ్డి, పుల్లారెడ్డి, రాము పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

సత్తుపల్లిరూరల్: సింగరేణి ప్రభావిత ప్రాంతమైన కిష్టారం ఎస్సీ కమ్యూనిటీహాల్‌లో శుక్రవారం సింగరేణి ఆధ్వర్యాన ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎస్.సుధాకర్‌రవు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కిష్టారం పీఓ వి.నర్సింహారావు ప్రారంభించారు. వైద్యులు అనుదీప్ గ్రామస్తులకు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేణుక, ఈశ్వర్, ఎంపీటీసీ సునీత, రాజు, టీబీజీకేఎస్ పిట్ సెక్రటరీ మురళీకృష్ణ, సంక్షేమాధికారి విజయ సందీప్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని పాతబస్టాండ్ సెంటర్లో శుక్రవారం మట్టా రంగారావు జ్ఞాపకార్థం కౌన్సిలర్ మట్టా ప్రసాద్ ఏర్పాటు చేసిన కూలింగ్ మినరల్ వాటర్ చలివేంద్రాన్ని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, నవ్య శ్రీను, జ్యోష్ణ, లక్ష్మణ్‌రావు, రమేష్, అంకమరాజు, శ్రీను పాల్గొన్నారు.

సెలవుల్లో పిల్లలు జాగ్రత్త

ఎర్రుపాలెం: వేసవి సెలవుల్లో ఇంటి వద్ద పిల్లలను జాగ్రతగా చూసుకోవాలని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.పద్మావతి సూచించారు. శుక్రవారం స్థానిక గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాలలో విద్యార్థినుల పేరెంట్స్‌తో ఏర్పాటు చేసిన ఇంపాక్ట్ ప్రోగ్రాంలో ఆమె మాట్లాడారు. సీవోఈ సెట్లో సీటు సాధించిన పాఠశాల విద్యార్థి కోట రత్నరోహిని అభినందిస్తూ మెమోంటో అందించారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ చిట్టిబాబు, వైస్ చైర్మన్ బాబురావు జాయింట్ సెక్రటరీ లోకేశ్వరరావు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కల్లబొల్లి మాటలు నమ్మొద్దు

బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ, ఎమ్మెల్యే సండ్ర



మాట్లాడుతున్న మంత్రి అజయ్‌కుమార్, పక్కన ఎమ్మెల్యే సండ్ర, డీసీసీబీ చైర్మన్ నాగభూషణం తదితరులు

తల్లాడ: అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది.. ఈ సమయాన కల్లబొల్లి మాటలతో ప్రజల ముందుకు పార్టీల ముసుగులో వచ్చే నాయకుల మాటలు నమ్మొద్దనీ రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సూచించారు. తల్లాడ మండలం రామానుజవరంలో శుక్రవారం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అధ్యక్షత వహించగా మంత్రి పువ్వాడ ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ఎన్నికలొస్తున్నాయంటే కొత్త పార్టీలు, నాయకులు ప్రగల్భాలు పలుకుతూ వస్తారని తెలిపారు. కానీ ప్రజలు మాత్రం ఏది మంచో, ఏది చెడో తెలుసుకోవాలని కోరారు. కరోనా కాలంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఈ ప్రభుత్వం, పాలకులు పని చేశారని గుర్తు చేశారు. కానీ ఈనాడు గొప్పలు చెబుతున్న వారు కరోనా సమయంలో బయటకు ఎందుకు రాలేదో చెప్పాలని సూచించారు. తెలంగాణాలో కల్యాణలక్ష్మీ, రైతు బంధు, రైతు బీమా, ఆసరా, సీఎంఆర్ఎఫ్, కంటి వెలుగు, కేసీఆర్ కిట్ వంటి పథకాలతో దేశంలోనే ఆదర్శంగా నిలుస్తోందని మంత్రి వివరించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు దేశానికి పట్టిన పెద్ద చీడ అని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో పనిచేసే ప్రభుత్వానికే ఓటు వేసి మరోసారి కేసీఆర్‌కు పట్టం కట్టాలని మంత్రి కోరారు. ఎమ్మెల్యే వెంకటవీరయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలో వంద కోట్లకు పైగా నిధులతో రహదారుల అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కె.ఉమామహేశ్వర్‌రావు, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేష గిరిరావు, ఎంపీపీలు దొడ్డా శ్రీనివాసరావు, అలేఖ్య, జెడ్పీటీసీలు దిరిశాల ప్రమీల, మోహన్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డితో పాటు దుగ్గిదేవర వెంకట్‌లాల్, డి.భద్రరాజు, శీలం కోటారెడ్డి, శీలం శివపార్వతి, దిరిశాల దాసురావు, కేతినేని చలపతి, నరేష్‌రాజు, ముచ్చా మురళి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని అడ్డుకుంటున్న కేంద్రం

ఆత్మీయ సమ్మేళనంలో ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్సీ మధు



మాట్లాడుతున్న ఎంపీ రవిచంద్ర, పక్కన ఎమ్మెల్సీ మధు, జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్ తదితరులు

ముదిగొండ: బీజేపీ పాలించే రాష్ట్రాల్లో జరగని అభివృద్ధి తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేసి చూపించారని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పేర్కొన్నారు. ముదిగొండ మండలం వనంవారికిష్టాపురంలో శుక్రవారం ఏర్పాటుచేసిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధిని ఓర్వలేక కేంద్ర ప్రభుత్వం అడుగడుగునా అడ్డుకుంటోందని విమర్శించారు. ఏదిఏమైనా తెలంగాణ ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మూడోసారి మద్దతు తెలపాలని కోరారు. అభివృద్ధి సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు. ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ కార్యకర్తలు ఏకతాటిపై పనిచేస్తే మధిరలో బీఆర్ఎస్‌కు విజయం ఖాయమని అన్నారు. 24గంటల విద్యుత్, షాదీముబారక్, కల్యాణలక్ష్మి, రైతు, రైతు బీమా పథకాలు ప్రవేశ పెట్టిన కేసీఆర్‌ను అందరం కలిసి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమ్మేళనంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, జెడ్పీ చైర్మన్ కమల్‌రాజు, ఎంపీపీ సామినేని హరిప్రసాద్, జెడ్పీటీసీ పసుపులేటి దుర్గతో పాటు నాయకులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, వెంకటరమణ, గడ్డం వెంకట్‌గౌడ్, దరిపల్లి వీరబాబు, యలగొండ స్వామి, పోట్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికుల ఆదరణ పొందాలి



మధిర: మాట్లాడుతున్న డాక్టర్ ప్రభుదయాళ్

మధిర/సత్తుపల్లిటౌన్: ప్రయాణికుల పట్ల విసుగు చెందకుండా వినయంగా మాట్లాడి ఆదరణ పొందాలని సత్తుపల్లి, మధిర ఆర్టీసీ డీఎంలు యు.రాజ్యలక్ష్మి, దేవదానంలు తెలిపారు. శుక్రవారం మధిర, సత్తుపల్లి డిపోల్లో కండెక్టర్లకు టాక్ట్ (టీఎస్ఆర్టీసీ ఏప్రిల్ చాలెంజ్ ఫర్ ట్రైనింగ్) కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంతో అనుభవం కలిగిన అధ్యాపకులు, బ్యాంకు మేనేజర్లు, ఎల్ఐసీ మేనేజర్లతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ ప్రభుదయాళ్, అధ్యాపకురాలు సుజాత మాట్లాడుతూ.. టీఎస్ ఆర్టీసీని ప్రయాణికులందరూ ఆదరించేలా ప్రయాణికులతో మమేకమై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ విజయశ్రీ, సూపర్‌వైజర్ సుబ్బారావు, గడ్డం శ్రీనివాసరావు, ఆనంద్, కండెక్టర్లు పాల్గొన్నారు.

పెనుబల్లి ప్రభుత్వాస్పత్రిని పరిశీలించిన డీసీహెచ్ఎస్



ఆస్పత్రిని పరిశీలిస్తున్న డీసీహెచ్ఎస్ వెంకటేశ్వరరావు

పెనుబల్లి: పెనుబల్లి ప్రభుత్వాస్పత్రిని డీసీహెచ్ఎస్ బి.వెంకటేశ్వరరావు శుక్రవారం పరిశీలించారు. పెనుబల్లి ప్రభుత్వ ఆస్పత్రి నూతన భవనానికి నిధులు మంజూరుకావడంతో ఈ నెల 24న మంత్రి హరీష్‌రావు శంకుస్థాపనకు రానున్న సందర్భంగా ఆస్పత్రిని సందర్శించి సూపరింటెండెంట్ రమేష్‌బాబును వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు వరుణ్, రంజింత్‌కుమార్ తదితరులు ఉన్నారు.

కులాల వారీగా జనాభా లెక్కలు తేల్చండి



మాట్లాడుతున్న నారాయణవరపు శ్రీనివాస్

పెనుబల్లి : త్వరలో జరగబోయే జనాభా లెక్కల్లో కులాల వారీగా లెక్కలు నిర్వహించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం వీయంబంజర్‌లోని వంగా దామోదర్ ఇంట్లో జరిగిన బీసీ సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. జన గణనలో కుల గణన చేపట్టి, దానికి అనుగుణంగా సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. బీసీ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ సాయిశేషు, జిల్లా అధికార ప్రతినిధి పంతంగి వెంకటేశ్వరరావు, వంశీ, సుభాష్ పాల్గొన్నారు.

సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జగన్నాథం మృతి



జగన్నాథం (ఫైల్)

కొణిజర్ల: మండలంలోని సింగరాయాపాలెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ప్రస్తుత గ్రామ ఉపసర్పంచ్ మట్టా జగన్నాథం (75) బ్రెయిన్ స్ట్రోక్‌తో శుక్రవారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆయనకు గురువారం రాత్రి బ్రెయిన్ స్ట్రోక్ రాగా కుటుంబ సభ్యులు ఖమ్మంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆయనకు ముగ్గురు కుమారులు, ఐదుగురు కూతుళ్లు ఉన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కొణిజర్ల సర్పంచ్ రామారావు, రోశయ్యలు జగనాథం మృతదేహంపై కాంగ్రెస్ జెండా కప్పి నివాళులు అర్పించారు. వారితో పాటు గ్రామ సర్పంచ్ జ్యోతి, ఎంపీటీసీ కృష్ణార్జునరావు, నాయకులు కృష్ణార్జునరావు, శ్రీనివాసరావు, రామారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి వర్గం నాయకులు తదితరులు నివాళులు అర్పించారు.

విద్యార్థులకు ఎల్ఐసీ అవార్డులు

మధిర: పట్టణంలోని టీవీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్టూడెంట్స్ ఆఫ్ ద ఇయర్ అవార్డులను శుక్రవారం మధిర ఎల్ఐసీ అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణ, ఉపాధ్యాయులు, ఎల్ఐసీ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలో బోరు వేయించిన టీచర్

కల్లూరు రూరల్: మండలంలోని చంద్రుపట్ల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో లెక్కల మాస్టారుగా పని చేస్తున్న దొడ్డపునేని శ్రీనివాసరావు తన సొంత డబ్బు రూ.50 వేలు వెచ్చించి బోరుపంపు వేయించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గొల్లమందల ప్రసాద్, ఏఎంసీ వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరావు, గ్రామస్తులు అభినందించారు.

పదోన్నతులు, బదిలీలు నిర్వహించాలి



మాట్లాడుతున్న పారుపల్లి నాగేశ్వరరావు

సత్తుపల్లిరూరల్: వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు నిర్వహించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సత్తుపల్లి నవభారత్ డిగ్రీ కళాశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పాఠశాల విద్యారంగం తీవ్ర సంక్షోభంలో ఉందని.. ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అర్హత కలిగిన ఉపాధ్యాయులు పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. ఈ సమావేశంలో నాయకులు రామారావు, నిర్మలకుమారి, మురళీమోహన్, రాజేశ్వరరావు, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, చంద్రశేఖర్, ఈశ్వరాచారి, వీరాస్వామి, ప్రసాద్, బాలయ్య, రమేష్, ఉమామహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

జయరామిరెడ్డి కుటుంబానికి పరామర్శ



జయరామిరెడ్డి కుటుంబీకులను పరామర్శిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే తదితరులు

వేంసూరు: మండలంలోని వెంకటపురానికి చెందిన బీమిరెడ్డి వెంకట జయరామిరెడ్డి(75)అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. హెటిరో డ్రగ్స్ అధినేత, ఎంపీ బండి పార్థసారధిరెడ్డికి తోడల్లుడైన జయరామిరెడ్డి మృతి చెందగా పలువురు ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, ఎన్టీఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే రక్షణనిధితో పాటు నాయకులు డాక్టర్ మట్టా దయనంద్ తదితరులు జయరామిరెడ్డి కుమారుడు, కుమార్తె మురళీధర్‌రెడ్డి, కృష్ణవేణి, కుటుంబ సభ్యులను పరామర్శించి మాట్లాడారు.

టీడీపీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

సత్తుపల్లిరూరల్: మండలంలోని రేగళ్లపాడు, రుద్రాక్షపల్లి, సత్తుపల్లి పట్టణంలో శుక్రవారం టీడీపీ ఆధ్వర్యంలో ఇంటింటికీ, వ్యాపార సముదాయాలకు వెళ్లి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బొంతు శ్రీనివాసరావు, ముప్పిడి శ్యామ్ సుధాకర్, మోరంపూడి రవి, నడ్డి కృష్ణ, కిలారి నరేష్, కుంట రాంబాబు, ఎస్‌డీ అనీఫ్, ఎస్‌డీ యాకూబ్, వి.రవీంద్ర, వడ్లపూడి వేణు ఉన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

వైరా: విద్యార్థులందరూ ఏడాదికాలంగా సేకరించిన పూర్ ఫండ్‌ను ఓ నిరుపేద కుటుంబానికి అందించారు. వైరాలోని మేరీ ఇమ్మాక్యులేట్ పాఠశాలలో 1 నుంచి 10 తరగతులు చదివే బాల బాలికలు 2022–23 విద్యా సంవత్సరంలో సేకరించిన పూర్ ఫండ్ రూ.10,000 లను వైరా మండలం పాలడుగు గ్రామానికి చెందిన మోదుగు గోవిందు అనే నిరుపేద కుటుంబానికి శుక్రవారం వితరణ చేశారు. ఈ నగదును హెచ్ఎం సిస్టర్ రాజపుష్పం, ఉపాధ్యాయులు సూతకాని ప్రేమ్‌చంద్, లలిత చేతులు మీదుగా నిరుపేద యువకుడు గోవిందుకు అందజేశారు.

విద్యార్థులను ప్రోత్సహించాలి

కారేపల్లి: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహిస్తే.. అన్ని రంగాల్లో రాణిస్తారని సింగరేణి జెడ్పీటీసీ వాంకుడోతు జగన్, ఎస్సై పుష్పాల రామారావులు అన్నారు. శుక్రవారం మండలంలోని పేరుపల్లి ప్రాథమిక పాఠశాలకు చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్యామ్‌లాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బోధన పరికరాలను అందజేశారు. చేతన ఫౌండేషన్ చేస్తున్న సేవాకార్యక్రమాలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్యామ్‌లాల్, వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, శ్రీగురువమ్మ తల్లి దేవాలయం కమిటీ చైర్మన్ నాగేశ్వరరావు, హైస్కూల్ హెచ్ఎం శ్రీనివాసరావు, చేతన ఫౌండేషన్ ప్రతినిధి సీతారామయ్య, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులకు మెరుగైన పరిహారం అందిస్తాం



రైతులతో మాట్లాడుతున్న ఆర్డీఓ రవీంద్రనాథ్

బోనకల్: నేషనల్ హైవే కింద భూములను కోల్పోతున్న రైతులకు మెరుగైన పరిహారం అందిస్తామని ఆర్డీఓ ఆర్.రవీంద్రనాథ్ అన్నారు. శుక్రవారం మండలంలోని తూటికుంట్ల రెవెన్యూ పరిధిలో ఎన్‌హెచ్ కింద సేకరించిన భూములను ఆయన పరిశీలించారు. 92 సర్వే నంబర్‌లో 24.5 కుంటల భూమిని సేకరించగా రైతు చిర్రా వెంకయ్య పేరు బదులు చిత్తరు రామారావు పేరు నమోదైంది. ఈ విషయమై రైతు ఆర్డీఓకు తెలిపాడు. అదే విధంగా సేకరించిన భూమికి, రైతులు కోల్పోయిన భూమికి మధ్య వ్యత్యాసం వస్తుండడంతో తిరిగి రీ సర్వే చేయాన్నారు. దీంతో ఆర్డీఓ ఈ నెల 24న తిరిగి రీ సర్వే నిర్వహించి ఎకరాకు రూ.24 లక్షలు ఇప్పిస్తామన్నారు. రైతులు రూ.30 లక్షలు ఇప్పించాలని, హైవేకు సేకరించిన భూమిలో ఇరువైపులా 3 మీటర్లు కేటాయిస్తే పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు ఉండవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్ శ్వేత, ఆర్ఐలు సత్యనారాయణ, లక్ష్మణ్ నాయక్, రైతులు వేమూరి ప్రసాద్, కోలేటి జగన్నాదం, పాపినేని రామారావు, కోలేటి ఆనందరావు, పాశం వెంకయ్య, శ్రీను పాల్గొన్నారు.

మక్కలు ప్రభుత్వమే కొనుగోలు చేయాలి



కొణిజర్ల: లాలాపురంలో రహదారిపై నిరసన తెలుపుతున్న రైతులు

కొణిజర్ల/బోనకల్: ప్రభుత్వం తక్షణమే మార్క్‌ఫెడ్ ద్వారా మక్కలను కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, రైతుసంఘం నాయకుడు దొండపాటి నాగేశ్వరావు డిమాండ్ చేశారు. శుక్రవారం కొణిజర్లలోని లాలాపురంలో రైతులు రోడ్డుపై నిరసన ప్రదర్శన చేశారు. బోనకల్‌లో రైతులు మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆర్డీఓ రవీంద్రనాథ్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ మద్దతు ధర రూ.1,960 ఉండగా మార్క్‌ఫెడ్ ఏర్పాటు చేయకపోవడంతో దళారులు క్వింటా రూ.1,700కే అడుగుతున్నారని వాపోయారు. అవసరాల నిమిత్తం రైతులు దళారులకు అమ్ముకొని తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పారుపల్లి శ్రీనాద్‌బాబు, సంక్రాంతినరసయ్య, పురుషోత్తం, రామారావు, పాషా, ప్రభాకర్‌రావు, బత్తిరన్న, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సండ్రపై విమర్శలు సరికాదు..



మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

సత్తుపల్లిటౌన్: ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సహకారంతోనే డీసీసీబీ చైర్మన్ పదవి పొందిన ముచ్చా విజయ్‌బాబు ఇప్పుడు విమర్శలు చేయటం సరికాదని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ అన్నారు. సత్తుపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే సండ్రపై వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని, లేదంటే ప్రజాక్షేత్రంలో బుద్ధి చెప్పటం ఖాయమని హెచ్చరించారు. మూడోసారి ఎమ్మెల్యేగా సండ్ర నేతల సహకారం లేకుండా సొంత బలంతోనే గెలిచారన్నారు. ఆయనను ఏ పార్టీలో ఉన్నారో తెలియని వ్యక్తులు విమర్శలు గర్హనీయమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆత్మకమిటీ చైర్మన్ వనమా వాసు, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు ఎస్.కే.రఫీ, యాగంటి శ్రీనివాసరావు, నాయకులు కంటే నాగలక్ష్మి, వల్లభనేని పవన్, అంకమరాజు, ఎస్.కే.చాంద్‌పాషా, నాగుల్‌మీరా, గఫార్ ఖాన్, గుండ్ర రఘు, నర్సింహారావు, మారుతి సూరిబాబు, నరుకుళ్ల శ్రీనివాసరావు, అమరవరపు కృష్ణారావు, మధు, బుల్లా పాల్గొన్నారు.

కంటి వెలుగు ప్రతిష్టాత్మకం

వైరా: రాష్ట్రంలో 'కంటి వెలుగు'ప్రతిష్టాత్మకమైన కార్యక్రమమని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ అన్నారు. శుక్రవారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం వైద్య శిబిరాన్ని పరిశీలించి కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, బీఆర్ఎస్ వైరా పట్టణ అధ్యక్షుడు మద్దెల రవి, కౌన్సిలర్లు డాక్టర్ డి.కోటయ్య, ఇమ్మడి రామారావు, నాయకులు కట్టా కృష్ణార్జునరావు, డాక్టర్ కాపా మురళీ కృష్ణ, డాక్టర్ పెరుమాళ్ల కృష్ణమూర్తి, వైరా పట్టణ మహిళా అధ్యక్షురాలు బానోత్ సక్కుబాయి, మోటపోతుల సురేష్, దాసరి శ్రీను, కోపెల తంబీ తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీపై అవగాహన



గొర్రెల కమిటీ చైర్మన్ నరసింహారావుకు రికార్డు అందిస్తున్న పశువైద్యాధికారి

వేంసూరు: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీ రెండో విడత కార్యక్రమంపై వేంసూరు మండల పశువైద్యాధికారి ఎస్కే జానీ అవగాహన కల్పించారు. శుక్రవారం మండలంలోని కల్లూరుగూడెం గ్రామ గొర్రెల పంపిణీ కమిటీ చైర్మన్ నీలపాల నరసింహారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో అర్హులైన లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జానీ మాట్లాడుతూ.. అర్హులైన లబ్ధిదారులు ఏప్రిల్ 30లోపు లబ్ధిదారులకు కేటాయించిన వర్చువల్ అకౌంట్ ద్వారా ఖమ్మం జిల్లా కలెక్టర్ పేరుతో రూ.43,750 లు జమ చేయాలన్నారు. లబ్ధిదారులు ఆధార్‌కార్డు, కులధృవీకరణ పత్రం, బ్యాంక్ పాసుబుక్ జిరాక్స్‌తో పాటు నామిని ఆధార్ కార్డు జిరాక్స్ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెల కమిటీ సభ్యులు నాగా ప్రసాద్, బొమ్మన బోయిన వెంకటేశ్వరరావు, రాచూరి గంగరాజు, పొట్లపూల సింహాద్రిరాజు, నీలపాల నాగరాజు, మామిళ్ళ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు పునరుత్థానమే మానవాళికి పురస్కారం



మాట్లాడుతున్న శ్యామ్యూల్ కిరణ్

సత్తుపల్లిటౌన్: క్రీస్తు ప్రభువు పునరుత్థానమే మానవాళికి పురస్కారమని బైబిల్ మిషన్ అధ్యక్షుడు డాక్టర్ జె.శ్యామ్యూల్ కిరణ్ అన్నారు. సత్తుపల్లిలోని లక్ష్మీప్రసన్న ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ బైబిల్‌మిషన్ కోఆర్డినేటర్ బి.వరప్రసాద్ ఆధ్వర్యాన రెండురోజులుగా నిర్వహిస్తున్న క్రీస్తు ప్రభువు పునరుద్ధరణ పురస్కారాల పండుగల్లో శుక్రవారం ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సభలో బైబిల్‌మిషన్ గవర్నింగ్ బాడీ సభ్యులు మారణాత, కె.ఏలియా, ఐజాక్, జయాకర్, ఎస్.సువర్ణకుమార్, బి.రాకడ రాజా, ఎస్.రాజు, మోషే, విశ్వారావు, యేసుపాదం, సజీవం, చార్లిస్‌బెన్నీ, ప్రశాంత్, మహిమాకర్, సీహెచ్ ఎలీషాజాన్, దేవదాస్‌బిన్నీ తదితరులు పాల్గొన్నారు.

27న సర్వసభ్య సమావేశం

ఏన్కూరు: ఈ నెల 27న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ బయ్యారపు అశోక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నిర్వహించే సమావేశానికి అధికారులు తమ నివేదికలతో హాజరు కావలసిందిగా కోరారు.

రంజాన్ పండుగ పవిత్రమైనది

రంజాన్ పండుగ ముస్లిం సోదరులకు పవిత్రమైన పండుగ అని పలువురు వక్తలు అన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని అన్ని మండలాల్లో నిరుపేద ముస్లింలకు పలువురు దాతలు, ప్రభుత్వం రంజాన్ కానుకలను శుక్రవారం అందించారు. 14 రకాల సేమియా సామగ్రి, చీరలు, నిత్యావసరాలను అందించారు. అంతే కాకుండా పట్టణంలోని మసీద్‌లో శుక్రవారం రాత్రి ముస్లింలకు రంజాన్ పండుగ సందర్భంగా నిర్వహించిన ఇఫ్తార్ విందులో ప్రముఖులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



కారేపల్లి: ముస్లింలకు నిత్యావసరాలను అందజేస్తున్న ఎంపీడీఓ చంద్రశేఖర్



కల్లూరు రూరల్: రంజాన్ సేమియా కిట్లను పంపిణీ చేస్తున్న సీఐ హనూక్



బోనకల్: పేద మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం